భారతదేశ సాంస్కృతిక వారసత్వం - మేథో పరమైన జాగృతి

1. సింధు నాగరికత తవ్వకాలు మొట్టమొదట ప్రారంభించింది ____
2. మహాబలిపురం మందిరాలను___ నిర్మించారు.
3. సిపాయిల తిరుగుబాటుకు నిమిత్త కారణం ____ ప్రవేశ పెట్టడం.
4. భారతదేశంలో సతీసహగమనాన్ని రూపుమాపిన బ్రిటిష్ వ్యక్తి ____.
5. 16వ శతాబ్దంలో భారతదేశంలో వాణిజ్యంపై గుత్తాధిపత్యం వహించిన యూరప్ దేశం ____.
6. రామకృష్ణ మిషన్‌ను స్థాపించింది ____.
7. ఢిల్లీలోని 'ఎర్రకోట'ను నిర్మించింది ____.
8. భారతీయ వైద్య శాస్త్ర ఆచార్యుడు ____.
9. 1857 సిపాయిల తిరుగుబాటు ____ లో ప్రారంభమైంది.
10. కనిష్కుడి కాలంలోని శిల్పకళను ____కళగా పిలుస్తారు.
11. ____సంవత్సరంలో ప్లాసీ యుద్ధం జరిగింది.
12. అజంతా గుహలు ____ కాలంలోనివి.
13. కుతుబ్‌మినార్ నిర్మాణాన్ని ____ పూర్తి చేయించారు.
14. ____ పాలనాకాలంలో చైనా యాత్రికుడైన హుయాన్‌త్సాంగ్ భారతదేశాన్ని సందర్శించాడు.
15. వేదాలలో మొదటిది ____.
16. ____ లో అజంతా గుహలున్నాయి.
17. ____ లో బృహదీశ్వరాలయం నిర్మించారు.
18. బులంద్ దర్వాజా నిర్మాణ కర్త ____.
19. ప్రాచీన భారతదేశ గొప్ప ఖగోళ శాస్త్రవేత్త ____.
20. శంకరాచార్యుడు వ్యాఖ్యానించిన వేదాంతాన్ని ____గా పిలుస్తాం.
21. మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు ____.
22. ____కాలంలో సింధు నాగరికత ఆవిర్భవించి నట్లుగా తెలుస్తుంది.
23. __లోని మాంటేగోమెరీ జిల్లాలో హరప్పా ఉంది.
24. మొహెంజొదారోలోని ____నగర సంస్కృతికి అత్యుత్తమ ఉదాహరణ.
25. వేద సాహిత్యాన్ని సృష్టించిన వారు ____.
26. దక్షిణాదిలో ____ సంస్కృతి, ఉత్తరాదిలో ____ సంస్కృతి నెలకొన్నాయి.
27. ____ పాలనా కాలంలో మాత్రమే మనదేశంలో రాజకీయ, పరిపాలన ఏకరూపత కనిపిస్తుంది.
28. జైన మతం నుంచి ప్రేరణ పొందిన కళా సంప్రదాయం ____.
29. పద్మాలను అద్భుతంగా చిత్రీకరించడం ____ కళా సంప్రదాయ గొప్పతనం.

30. ఉత్తరప్రదేశ్‌లోని _____ ఇటుకల ఆలయం గుప్తుల కాలం నాటిది.
31. తంజావూర్ బృహదీశ్వరాలయాన్ని నిర్మించిన రాజు _____.
32. దేశంలోనే అతిపెద్ద నటరాజ విగ్రహం __లో ఉంది.
33. శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన ఆలయాలు _____.
34. ఇండో-పర్షియన్ చిత్రలేఖన సంప్రదాయానికి పునాది వేసిన చక్రవర్తి _____.
35. మినియేచర్ చిత్ర లేఖనాన్ని ఆదరించిన మొఘల్ చక్రవర్తి _____.
36. భారత్-పర్షియన్ వాస్తు శిల్పకళను ఆదరించింది _____
37. అతి ప్రాచీన భారతీయ భాష _____.
38. గణపతి ఉత్సవాలను, శివాజీ ఉత్సవాలను ప్రారంభించింది _____.
39. 1857 తిరుగుబాటును _____పోరాటమని పేర్కొంటారు.
40. చంద్రగుప్త విక్రమాదిత్యుడి ఆస్థానంలో కవులను _____ అని పిలిచేవారు.
41. _____ ఆస్థానంలో అష్టదిగ్గజాలనే కవులు కొలువై ఉండేవారు.
42. భక్తి ఉద్యమం తలెత్తడానికి _____ సన్యాసుల బోధనలే కారణం.
43. తాజ్‌మహల్‌ను నిర్మించిన చక్రవర్తి _____
44. విద్యావంతులైన భారతీయులకు కమ్యూనికేషన్ మాధ్యమంగా _____ భాష ఎంతో సేవలందించింది.
45. ప్రాచ్య విదేశీ క్రైస్తవ మత ప్రచారకుల్లో _____ ప్రసిద్ధుడు.

జవాబులు

1. సర్ జాన్‌మార్షల్; 2. నరసింహవర్మ/ పల్లవులు; 3. ఎన్‌ఫీల్డ్ తుపాకులు; 4. విలియం బెంటింక్; 5. పోర్చ్ గల్; 6. స్వామి వివేకానంద; 7. షాజహాన్; 8. చర కుడు; 9. మీరట్; 10. గాంధారకళ/ గ్రీకు బౌద్ధ మత కళ; 11. 1757; 12. గుప్తుల; 13. ఇల్‌టుట్‌మిష్; 14. హర్షుని; 15.రుగ్వేదం; 16. ఔరంగాబాద్(మహారాష్ట్ర) ; 17. తంజావూర్; 18. అక్బర్; 19. ఆర్యభట్ట/వరాహ మిహిరుడు; 20.అద్వైతం; 21, బాబర్; 22. క్రీ.పూ. 2500; 23. పంజాబ్; 24. మహా స్నాన వాటిక; 25. ఆర్యులు; 26.ద్రావిడ,ఆర్య;27.బ్రిటిష్;28. మధురకళ; 29. అమరావతి; 30. భీతర్‌గావ్; 31.రాజ రాజచోళుడు; 32. చిదంబరం; 33. విఠలాస్వామి/ హజరారామ స్వామి ఆలయం; 34. అక్బర్; 35. జహంగీర్; 36. షాజహాన్; 37.సంస్కృతం; 38.తిలక్; 39.భారత ప్రథమ స్వాతంత్ర్య; 40. నవరత్నాలు; 41. శ్రీకృష్ణదేవరాయల; 42.సూఫీ; 43.షాజహాన్; 44. ఇంగ్లిష్; 45. విలియం కేరీ.

ముఖ్య ప్రశ్నలు

4 మార్కులు

1. 1857 సిపాయిల తిరుగుబాటు గురించి రాయండి?
2. సింధు నాగరికత గురించి క్లుప్తంగా రాయండి?
3. భారతదేశ చరిత్ర లక్షణాలను తెలపండి?

2 మార్కులు

1. భక్తి ఉద్యమం గురించి రాయండి?
2. దక్షిణ భారతదేశంలోని దేవాలయాల గురించి రాయండి?
3. భారతీయులపై ఆంగ్లభాష ప్రభావం ఎలా ఉంది?
4. భారతదేశంలో సాంస్కృతిక ఐక్యతకు దోహదపడిన అంశాలేమిటి?

1 మార్కులు

1. ప్రాచీన భారతీయ తత్వశాస్త్రంలోని ఆరు తాత్విక చింతన విధానాల గురించి తెలపండి?
2. భారతీయ శిల్పకళకు మొఘలులు చేసిన సేవలు ఏమిటి?